ప్ర. మీ అమ్మగారు అనుమతి ఇచ్చారటగదా?

జ. ఈ సర్కస్ జరిగిన 10 రోజుల తరువాత పేపర్లో వార్త వచ్చేవరకు ఇంట్లోగానీ, సమాజంలో గానీ ఎవరికీ తెలీదు. బహుశా పోలీసుశాఖవారో, ఇంటలిజన్స్ వారో ఇంటికి వచ్చి అడిగితే నాన్న ఉద్యోగం ఊడుతుందనో, పిల్లలతో వీధిన పడతామనో నాన్నను జైల్లో పెడతారనే బెదురుతో అభ్యంతరం లేదనో అనుమతి ఇచ్చాననో అమ్మ వాళ్లకు చెప్పివుంటుంది. కానీ మీరే ఆలోచించండి. ఏ భార్య మాత్రం భర్త మరో పెళ్ళి చేసుకోడానికి అనుమతి ఇస్తుంది? ఒకవేళ మొదటి భార్య అనుమతి ఇచ్చిన రెండోపెళ్ళికి స్థిరపడిందంటే ఆ ఆడమనిషి ఏ కోవకు చెందింది? అది ఎలాంటి పెళ్ళి? ఏ స్త్రీ అయినా వివాహిత మాతృమూర్తి గౌరవనీయురాలు. కానీ ఇందిరగారి కామసంబంధాలు తెలిసాక ఆ స్థానం ఆ గౌరవం ఆమెకు ఎవరూ ఇవ్వరు.

ప్ర. ఈ పెళ్ళి ఎప్పుడు జరిగింది?

జ. ఆమె చెబుతున్న డేటు, చోటు కరక్టే. అరిపిరాల విశ్వం ఈ సర్కస్ కు రింగు లీడర్. సర్కస్ ముగిసిన మరుక్షణమే అతణ్ణి లాతు కొట్టేసింది. **కామ్ ఖతమ్ ఆద్మీ ఖతమ్** అన్నదే ఆమె జీవన వేదాంతం. అప్పటినుంచి మూడేళ్ళ వరకూ నాన్న విశ్వం మధ్య మాటల్లేవు. సాహిత్యంలో జరిగే రెండో పెళ్ళికి రాజకీయ నాయకులు పెద్దలా? వాళ్ళ ఆశీస్సులా? ఇదే నిజమైతే రాజధానిలోనే కుటుంబ పెద్దల సమక్షంలో అట్టహాసంగా ఘనంగా ఎందుకు జరగలేదు? ఈ వంటవాళ్ళ రాతలు బొత్తిగా తలాతోకా పొంతన లేనివి. బందిపోటు దొంగలు చీకట్లో ముసుగు వేసుకుని బ్యాంకుకు కన్నం వేసినట్లు, ఎవరికంటా పడకుండా కర్నాటకలో మారుమూల గుడిలో ఎందుకు జరిగినట్టు? అది పెళ్ళీ కాదు పెద్దల ఆశీస్సులు అంతకంటే లేవు. సాహిత్యంలో సాహిత్యం ముసుగులో ఒక సుదీర్ఘ నేర గాథకు మొదటి ఘటం అది.

ప్ర. ఇకపై మీ పునర్ముద్రణ పనులేమిటి?

జ. నాన్న రచనల హిందీ, ఇంగ్లీష్ అనువాదలు, పునర్ముద్రణ మొదలైంది. రాబోయే రెండేళ్ళలలో ఈ పని పూర్తి చేయాలని అనుకుంటున్నాను.

ప్ర. కోర్టు కేసు ఏ దశలో ఉంది?

జ. దిగువ కోర్టు సుస్పష్టంగా తీర్పు చెప్పింది. సంపూర్ణ వస్త్రాపహరణం జరిగింది. అప్పీలుకు ఏ మాత్రం అవకాశం లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. కానీ వకీళ్ళు, వంటవాళ్ళు, అస్థాన జగిలాలు ఆమెను రెచ్చగొట్టి పైకోర్టులో కేసు వేయించవచ్చు. ఇక అక్కడ జరిగేది ద్రౌపదీవస్రాపహరణమే.

– శ్యామ్ మోహన్